కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 18, మార్చి 2025 | 16 పేజీలు


## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



16లో.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

# కనుమరుగవుతున్న బంధాలు

2 లో..





### బంధాలు మరిచి ఆస్తులకై ప్రాకులాట... ఆస్తుల కోసం హత్యలు...

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త: రూపాయి రూపాయి నువ్వేం చేస్తావు అంటే...హరిశ్చంద్రుడు చేత అబద్ధం ఆడిస్తా..అయినవారని చూడకుండా అంతం చేస్తా...అన్నట్టుగా వుంది, నేటి సమాజంలో పరిస్థితి..డబ్బు మోజులో పడిన యువతరం అయినవారిని కూడా అంతం చేసేందుకు వెనుకాడటం లేదు.కరీంనగర్ జిల్లాలో రక్త సంబంధాలకు విలువ లేకుండా పోయింది.కన్నవారిని చంపినవారు కొందరయితే కట్టుకున్నవారిని చంపే వారు మరికొందరు.కాసులకు ఇస్తున్న విలువ కాటికి పంపేవరకు తెలియడం లేని పరిస్థితి తయారైంది.నానాటికీ అంతరించిపోతున్న మానవ సంబంధాలపై వార్త ప్రత్యేక కథనం.....

## వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం



16లో..

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

వలస కార్మికుల పిల్లల చదువులు ప్రోత్సహిస్తామని, ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వలస కూలీల కార్మికుల యజమానులు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 400 మంది వలస కార్మికుల పిల్లలను గుర్తించామని తెలిపారు. వీరందరికీ సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో బోధిస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం అందిస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.



16 లో..

## రమణీయం... శివపార్వతుల కల్యాణం

**వైభవంగా ఆది దంపతుల లగ్గం**

**కల్యాణానికి భారీగా తరలి వచ్చిన భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని, అమ్మవార్లను ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ఏర్పాటు చేసిన కల్యాణ మంటపం వరకు మేళ తాళాలతో ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈవో వినోద్ రెడ్డి, వధువు తరుపు అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వరగారి సురేష్ నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా కల్యాణ తంతు నిర్వహించారు. ఉదయం 10గంటల 50 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున ఆది దంపతుల కల్యాణం జరిగింది. దేవస్థానం తరుపున ఈవో, మున్సిపల్ తరుపున కమిషనర్ అన్వేష్ కుమార్ స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం లోని భాగంగా కంటి సెలు కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ,కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రారంభించారు. రాష్ట్రీయ బాల సస్త్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కంటి చేఅద్దాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ,,విద్యార్థులను ,ఉద్దేశించి మాట్లాడుతూ,కంటిలోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహార మైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేశాము. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు మరియు సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి



అద్దాల పంపిణీ జరుపుతామని డిఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,డెమో. సంపత్ డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ , పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ ,ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** బిఆర్ఎస్ పాలన మాకొద్దు అంటూ ప్రజలు తీర్పు ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులకు తెలిసి రాలేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూన్నట్లు ప్రకటనలో తెలిపారు.టిపిసిసి, డిసిసి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాలతో ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ వర్మ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ దళితుడుని ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి మోస పూరిత వాగ్దానాలు చేసిందన్నారు.బి అర్ ఎస్ నాయకులకు దళితులంటే చిన్నచూపు ఎందుకన్నారు. ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేయటం జరిగిందన్నారు.ఈ మోసా పూరిత మాటలకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని.డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నాని ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ, సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసం రమేష్, బొల్లె పురుషోత్తం, షేక్ షంషుద్దీన్, యాస మహేష్, కోకిల మల్లికార్జున్, గూటం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

*ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :*

మార్చి 21వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జీ పాణిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 3134 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు, దీనికిగాను 21 పరీక్షా కేంద్రాలలో 21 చీఫ్ సూపర్డెంట్లు, 21 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించగా సుమారు 170 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని, ఫిజిక్స్ మరియు బయాలజీ పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. విద్యార్థులకి వార్షిక పరీక్షా సమయంలో అందించే ఓఎంఆర్ షీట్ పై అవగాహన కోసం ప్రీఫైనల్ సమయంలో 2 పరీక్షలకు ఓఎంఆర్ షీట్ అందజేసి అభ్యాసం చేయించడం జరిగిందని వారు అన్నారు. పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలిఏ సి జి ఈ అప్పని జయదేవ్పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో నిరక్ష ్యం వహించకూడదని వారు అన్నారు. పరీక్షల సమయంలో



నిబంధనల మేరకు విద్యార్థులకు ఎటువంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత మైన వాతావరణంలో పరీక్షా కేంద్రం నిర్వహించేలా చర్యలు తీసు కోవాలని వారు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం మెడికల్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉంటారని, ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు పరీక్షా సమయానికి గంట ముందు మరియు అనంతరం బస్సులు అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసు కోనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు ముందస్తుగా హాల్ టికెట్లు ప్రధానోపాధ్యాయుల వద్ద తీసుకొని ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని మరియు ప్రతిరోజు పరీక్షకు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు ఎవరి పెన్నులు పెన్సిల్స్ వారే తెచ్చుకోవాలని పరీక్ష సమయం మధ్యలో పక్కన ఉన్నటువంటి విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలిగించకూడదని వారు అన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతి పరిష్కరించాలి.

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కనుమరుగవుతున్న బంధాలు

**నేరాల జరుగుతున్న విధానం:**

జిల్లాలో నాలుగు రోజుల క్రితం తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామానికి చెందిన తఋకు వెంకటమ్మ అనే వృద్ధురాలు కొత్తపల్లి శివారులో దారుణ హత్యకు గురైంది.ఆమె హత్య వెనక అస్తివివాధాలే కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.అయితే హత్య చేసిన వ్యక్తి ఆమె కుటుంబసభ్యుల్లో ఒక్కరే అని తెలిసింది. గత ఏడాది చివర్లో ఒక వివాహిత, తన భర్తను అతని తల్లి ముందే దారుణంగా హింసించి, హత్య చేసింది.తన వివాహేతర సంబంధాలకు అడ్డు వస్తున్నందుకే హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నాగరిక సమాజంలో అనాగరికులుగా బతుకుతున్నట్లు కొన్ని సంఘటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది... బంధాలు, అనుబంధాలు,ఆత్మీయతలు మరచి ఆస్తుల కోసం ప్రాకులాటలో సొంతవారిని సైతం హత్య చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు...కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న కొన్ని హత్యలు కేవలం ఆస్తులు,భూములు సొంతం చేసుకోవడం కోసమే జరుగుతుండటం ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది..అక్రమ సంబంధాలకు అడ్డుస్తున్నారనే

**నేపంతో కొంతమంది సొంతవారినే కడతెరుస్తున్నారు...**

చట్టాలు,శిక్షలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ కొంతమందిలో మార్పు రావడం లేదు.వాటికి తోడు బందుత్వాల మధ్య జరుగుతున్న హత్యల నేపథ్యంలో నమోదైన కేసులు, కోర్టుల్లో చివరి వరకు నిలువకపోవడంతో ఈ తరహా నేరాలు పెరగడానికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు...

# ములుగులో భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**300 మందికి బిపి, షుగర్ వైద్య పరీక్షలు**

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం 12వ విడత లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. శ్రీ సత్య కంటి ఆసుపత్రి డా. అఖిల్ పర్యవేక్షణలో బీపీ, షుగర్ అత్యదునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి శిబిరానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పేద ప్రజలు హాజరై తమ కంటి లోపాలను దాదాపు 300 పై చిలుకు ప్రజలు పరీక్షి ంచుకోగా, వారిలో 39 మంది ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు నిర్ధారించారు. ఆపరేషన్ నిమిత్తం వారికి మహబూబాబాద్ జిల్లా యందు శ్రీ సత్య కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ రాబోయే కాలంలో మెగా హెల్త్ క్యాంపులో ఉచిత కంటి వైద్య శిబిరాలు మరియు ఆరోగ్యపరమైన వివిధ క్యాంపులను గ్రామ గ్రామాన నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలి

**ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి**

**ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం వెంటనే ప్రకటించాలని ములుగు మండల తహసిల్దార్ విజయభాస్కర్ గారికి సిఐటీ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని పిలుపుమేరకు ములుగు జిల్లాలో 9 మండలాల త హసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి 9 మంది తహసీల్దారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అనేది నిర్ణయించేసి ఇవ్వకుండా పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందని అన్నారు. గతంలో హెల్త్ కమిషనర్ గారితో చర్చలు సందర్భంగా ప్రమాద బీమా కల్పిస్తామని ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయాలనీ.ఎల్సిడిసి పోలియో ఎన్ సి డి తదితర సర్వేల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్నా 6 నెలల పి ఆర్ సి వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫిక్స్డ్ వేతనం ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, కవిత, గుండెబోయిన రమాదేవి, రేణుక, సభిత, పద్మ, అరుణ, జ్యోతి, సుజాత, యశోద, సునీత. ధనలక్ష్మి. ఈశ్వరి. స్వర్ణ శ్యామల పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను అందించడంలో పూర్తిగా వైఫల్యం

డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘం లో జరిగిన డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొణుగూరి హనుమంత్ అధ్యక్షతన డిహెచ్పిఎస్ సమావేశం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ 2025 26 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు జనాభా దాబాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని 22 శాతం ఉన్న దళితులకు కనీస ఇరవై శాతం బడ్జెట్లో కేటాయించాలని

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం హయాంలో ఎస్సీ సబ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు దారి మళ్లించడం జరిగింది ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా ఎస్సీ ఎస్టీలకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఇవి అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ స్వయం ఉపాధి పథకాలకు ఉపయోగించాలని ఎస్సీ ఎస్టీలకు దళితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు నిరుపేద అర్హులైనటువంటి నిరుపేద దళితులకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు సాటి మనిషి నెత్తురులు చెమటగా మార్చి సాధించిన ఉత్పత్తిలో ఆదాయంలో అధిక భాగాన్ని మోసపూరిత విధానాలతో అనుభవిస్తున్నారు మోసపూరిత విధానాలతో అనుభవిస్తున్నారు పరణ జీవులుగా బ్రతుకుతున్న విలాస వంతమైన జీవితాన్ని గడుపుతున్నారు గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద అర్హులైనటువంటి దళితులకు అందేలా చూడాలని కోరారు నిరుపేద దళితులను గుర్తించి ఎస్సీ ఎస్టీలకు వినియోగించాలని అప్పుడే నిరుపేదలకు ఆర్థిక సమస్యలు పోయి పరిష్కారం అవుతాయన్నారు ప్రభుత్వము ఆచరణాత్మకంగా ఎస్సీ సప్లై నిధులను పటిష్టంగా అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంత్ జిల్లా నాయకులు శనిగర పు ప్రవీణ్ డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్ రాస భూమయ్య మణుగూరు గంగ నరసయ్య బాలే లింగయ్య నక్క దుబ్బయ్య నక్క రాజయ్య దుబ్బ కైలాసం ఆ మెడ గంగాధర్ బొల్లారం రాజం బడుగు మురళి బొల్లారం బాబు మచ్చ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించాలి.

ఓదెల ప్రభాతవార్త.




ఓదెల మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా ఎస్ఎస్సి విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ౣ నారాయణ అన్నారు అదేవిధంగా ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు 10/10 జి పి సాధించాలని కోరారు అంతరం పాఠశాలలో విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులందరూ శ్రద్ధగా పరీక్షలు మంచిగా రాసి100శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులను సంతోష పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి అధ్యక్షురాలు రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు

## సామాజిక తనిఖీ సాదాసీదాగా ప్రజా వేదిక

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 15వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా సోమవారం ప్రజా వేదిక మండల సభ సాదాసీదాగా సదస్సు జరిగింది మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో పెద్దపల్లి డిఆర్డిఓ కాళ్నిదిని పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో 2023 2024వ సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలలో చేసిన పనులను తనకి చేసినారు 15వ విడత సామాజిక తనిఖీ సోమవారం మండల స్థాయి ప్రజా వేదిక లో వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన వివిధ పనుల పై డి ఆర్ డి ఓ కళ్నిదిని సమీక్ష నిర్వహించినారు వివిధ గ్రామాలలో జరిగిన అవకతవకలపై 2,200 రూపాయల జరిమానా విధించినారు ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి, ఏవివో కొమురయ్య ఏవివో గణేష్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీ ఓ షబ్బీర్ పాష శరత్ కుమార్ జె క్యూ సి హరికృష్ణ ఎస్ఆర్పి దేవేందర్. ఏపీవో రమేష్ ఈసీ శ్వేత టి ఏ లు జనార్ధన్ నాయక్ తదితర అధికార బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



మేడ్చల్లో మార్చి 16న సాయికుమార్ చీఫ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో జరిగిన మూడవ జాతీయస్థాయి కరాటే కుంకు పోటీల్లో సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మేఘన పుష్పా మీనాక్షి చరిష్మా అభినయ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి జీ హర్షవర్ధన్లతో పాటు బాల బాలికలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం ఎలిగేడు మండలంలోని శివపల్లె గ్రామంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనారావు స్వగృహంలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ మంకీ ట్విస్ట్ అకాడమీ మాస్టర్ జి సతీష్ లు పాల్గొన్నారు.



## రామగుండం కార్పొరేషన్ ముందు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని గంగా నగర్ ప్రాంతంలో గల మల్లుస్వరాజ్యం కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ మలుస్వరాజ్యం కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి నంబర్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కరెంటు, మంచినీరు, రోడ్లు, డ్రైనేజ్ తదితర సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ పథకం అమలు చేసి 5లక్షల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి మహేశ్వరి, నాయకులు సారయ్య, కాలనీవాసులు సృజన, కృష్ణకుమారి, సులోచన, పద్మ, అరుణ జ్యోతి, రజిత, సరిత, ఫర్వీన్ ల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కుక్కల దాడిలో 22 గొర్రెల మృతి

మెట్పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట గ్రామంలో సోమవారం తెల్లవారుజామున గొర్రెల మందపై జరిగిన కుక్కల దాడిలో రాచర్ల అంజయ్య కు చెందిన 22 గొర్రెలు మృతిచెందాయి. వివరాల్లోకి వెళితే ..అంజయ్య కు చెందిన గొర్రెల పాకలోకి కుక్కలు ప్రవేశించి గొర్రెల పై దాడికి పాల్పడగా.. 22 మృతిచెందగా..మరో 6 తీవ్రంగా గాయపడినట్లు,సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు రోదిస్తూ తెలిపాడు.కాగా..అంజయ్య కు చెందిన మిగతా 65 గొర్రెలకు ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసినట్లు,అలాగే గాయాలపాలైన వాటికి చికిత్స చేసినట్లు మండల పశువైద్యాధికారి మనీషా పటేల్ తెలిపారు.బాధితున్ని ప్రభుత్య పరంగా ఆదుకునేవిధంగా ప్రయత్నం చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.వీరి వెంట ఆర్ ఐ కాంతయ్య,పశువైద్య సిబ్బంది రవి,రమాదేవి, మోహన్, తదితరులు ఉన్నారు.

## మల్యాల లోఅర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

తృటిలో తప్పిన ప్రాణాపాయం

బాధితురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే, దాతలు

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం కేంద్రానికి చెందిన బీద కుటుంబానికి చెందిన సట్ట



లత మూడేళ్ల క్రితం తన భర్తను కోల్పోయి తన చిన్నారితో ఇంట్లో ఉంటుండగా సోమవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి ఇంట్లో బంగారు వస్తువులు, వంట సామాగ్రి, బట్టలు తో పాటు విలువైన ఇతర వస్తువులు కాలిపోయాయి, ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్నప్పటికీ లత తన కుమారునితో సురక్షితంగా బయట పడ్డారు. స్థానికులు 10 0 సమాచారం ఇవ్వగా, బ్లూ కోర్ట్ పోలీసులు మధుసూదన్ రెడ్డి, సంపత్ లు ఫైర్ ఇంజన్ తెప్పించి మంటలను అదుపు చేశారు, కాగా ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా, బాధితురాలికి ఐదువేల సాయం పంపించిన ఎమ్మెల్యే కాగా సంఘటన విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన వంతు సాయం రూ, 5 వేల నగదును స్థానిక కాంగ్రెస్ నేతలకు పంపించగా వారు ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ బాధితురాలికి అందజేశారు, కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి నాయకులు కటకం వినయ్, కొత్తపల్లి బాబు వెంకటేష్ పాల్గొన్నారు,,....బాధితురాలికి అండగా మన నేస్తం ఫౌండేషన్ మన నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కీసర గణేష్ ఆధ్వర్యంలో, అగ్ని ప్రమాదం లో ఇల్లు కాలిపోయిన బాధితురాలు కు ఒక నెల కు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు, కార్యక్రమంలో కీసర గణేష్ ,వెంకటేష్ ,రుత్త కిషన్ భూమేశ్వర్ ,చందు, మధు, గంగాధర్ , అరుణిత్,వెంకటేష్, వరుణ్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్..రిమాండ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో శనివారం రోజున పడాకమలాకర్ పై పెట్రోల్ పోసి నిప్పు అంటించడంతో గాయాల పాలై జగిత్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతున్న కమలాకర్ నుండి న్యాయమూర్తి మరణ వాంగ్మూలం తీసుకున్నారు కాగా సాయంత్రం కమలాకర్ మృతి చెందాడు మృతుడు ఇచ్చిన వాంగ్మూలంతో ఐదుగురు నిందితులు పడాల చిరంజీవి పడాల రంజిత్ పడాల జమున ఆవుల శిరీష ఆవుల శోభన్ బాబు లను జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు

# ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



ఎండాకాలం నేపథ్యంలో ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు, మిగతా సిబ్బంది ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు రోజంతా బస్సుల్లో వేడి వాతావరణం లో తిరుగుతుంటారని, వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశంతో మజ్జిగ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సాదిక్ ఆలీ, ఆఫీసు సూపర్డెంట్ గంగారాం, ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సాగర్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మూడవరోజు పంచసూక్త హవనం...



**కోరుట్ల, ప్రభాతవార్త** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్లో శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయ షోడశ (17వ) బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాధన, శాత్తుమూత్తై శాంతిపాఠం, చతు స్థానార్చన, నిత్య హవనం, పంచసూక్త హవనం, పూర్ణాహుతి, తీర్థ గోష్టి కార్యక్రమాలు యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, బాలాజీ స్వామి, వరం వాసుదేవాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరంబదూరి శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఉప్పులూరి రాఘవులు, చిలుక గంగాధర్, రేగుల మోహన్, కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టికోణం

కోరుట్ల, ప్రభాతవార్త



భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల కార్యక్రమం వాసవి కల్యాణ భవనంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా యాదగిరి బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలు ఒకే సారి నిర్వహించడం వాళ్ళ దేశానికి, రాష్ట్రానికి, ప్రతి గ్రామానికి, వార్డులకు జరిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ దోనికెల్ నవీన్, కో కన్వీనర్ సుధవీని మహేష్, జిల్ ఆఫీసు బేరర్ జుంబర్తి దివాకర్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఇట్యాల నవీన్, చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, చిరుమల్ల ధనుంజయ్, పోతుగంటి శ్రీనివాస్, సర్పంచ్ తుకారాం గౌడ్, బీజేవైఎం సాడిగే మహేష్, కలాల సాయి చందు, రాఘవులు, మ్యాకల గణేష్, నేమూరి విజయ్ వివిధ మండలాల అధ్యక్షులు, కోరుట్ల పట్టణ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జీ లు బిజెపి నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగవంతుణ్ణి చేరడమే ప్రతీ జీవి లక్ష్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

భగవంతుణ్ణి చేరడమే ప్రతీ జీవి లక్ష్యం అని హార్ట్ ఫుల్ నెస్, రామచంద్ర మిషన్ యోగ ట్రైనర్ హరికృష్ణ పేర్కొన్నారు. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో 3 రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన యోగ కార్యక్రమం ఆకట్టుకుంది. మొదట నిర్వాహకులు మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్ ఫుల్నెస్ సంస్థ లక్ష్యాలను పరిచయం చేశారు. ధ్యాన శిక్షకులు హరికృష్ణ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మన ప్రస్తుత స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండడానికి ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతీ నిత్యం భగవంతుణ్ణి ప్రార్థించాలని , ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన ప్రతీ వ్యక్తి కనీసం 30 నిమిషాలు కేటాయించి ఎవరి కోసం వారు ప్రార్థన చేయాలని కోరారు. ప్రతీ నిత్యం ఈ ధ్యానం చేయడం ద్వారానే పురోగతి సాధ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు, నిర్వాహకులు కేఎల్ఎన్ కృష్ణ, పడిగెల శ్రీనివాస్, మంచాల జగన్, బట్టు హరికృష్ణ, మంచాల రాజలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ వేదికగా అవమానకరమైన ప్రకటనలపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై కొందరు బిఆర్ఎస్ నాయకులు ట్విట్టర్ వేదికగా అవమానకరమైన ప్రకటనలు, చిత్రాలను మార్ఫింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్విట్టర్ వేదికగా నకిలీ వీడియోలు సృష్టించి ముఖ్యమంత్రిని కించపరిచే విధంగా అవమానం చేస్తూ ట్విట్టర్ లో కొందరు



నాయకులు కక్షపూర్వకంగా వ్యక్తిగతంగా అవమానించడం సరికాదన్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు బిరుకుల విజయ్ పటేల్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కడకుంట్ల గంగాధర్ ,ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పోల్కం శివ ,ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ కేద్దార్ పాల్గొన్నారు

# ఆశ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలంటూ తహసిల్దార్ వినతి

**మేడిపల్లి, ప్రభాతవార్త** ఆశ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మేడిపల్లి మండల ఆశా వర్కర్లు స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశామని, ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి, కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారని, వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని, ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమున, లాస్య, జయలక్ష్మి, మమత,శారద, సుజాత, వాణి,గంగజల, శ్రీలత, వసంత, కళావతి, రాధా, గీతా రాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు




# శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అష్టలక్ష్మి దేవాలయంలో ఆలయ బ్రహ్మోత్స వాల వేడుకల్లో భాగంగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టగా ఆలయ పక్షాన మాజీ ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ నిర్వహకులు, బి ఆర్ ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త** ఈ నెల అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సారంగాపూర్ మండలం నాగూరు గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాని అవమానించే విధంగా కొన్ని చెడ్డ పనులు చేయడం జరిగిందని, దాడి చేసిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు చేసుకోవాలని కోరుతూ డిఎస్పి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన వారిలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అందులో నుండి నుంచి ఒక నిందితుడిని మాత్రమే రిమాండ్ చేయడం జరిగిందని, మిగతా ముగ్గురిని కూడా రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేడిపల్లి ఎంపీపీ ఇజ్రాయిల్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, బీఎస్పీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి సంపత్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి, మండల అధ్యక్షులు బంగారు దీపక్, దాసరి సతీష్, బెక్కెం శంకర్, ఎవుసం గంగాధర్, ధోని పాల శంకర్, మైతపూర్ ప్రకాష్,మారంపల్లి రవి, వాళ్ళంశెట్టి శివ ఉరుమడ్ల లక్ష్మణ్. మారంపల్లి రవీందర్. మోర్తాడు రాజశేఖర్. ఇప్పల భూమయ్య, తడగొండ భూమయ్య,రాజయ్య, సింగరపు గంగాధర్, అన్ని మండలాల అధ్యక్షులు నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** నేటి తరం విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు ఈ మేరకు పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన గురుకుల సమావేశంలో ఆయన మాట్లాడారు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమా రెడ్డి మాజీవైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య తదితరులు సమావేశానికి హాజరుకాగా ఆయన మాట్లాడారు విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళితే విజయం చేకూరుతుందని అన్నారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తిని తెచ్చిపెట్టేలా ఉండాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు హాస్టల్ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి జలీల్ పద్మ పుష్పలత సత్యనారాయణ శారద షరీఫ్ పాషా సుధారాణి వీరేందర్ శారద సమత కృష్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ధరణి ప్రతి దరఖాస్తు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీజిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆర్డీవోలు,తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు.ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ధరణి దరఖాస్తులు ఇప్పటి నుండి ప్రతి ధరణి దరఖాస్తులు సంబంధించిన ఏ దరఖాస్తు అయిన 10 రోజుల లోపు వెను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి,ఎస్ లత, ఆర్డీవోలు మధు



సుధను, జీవాకర్ రెడ్డి , తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం రోజున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు వురిని పరామర్శించారు. తుంగుర్ గ్రామంలో మాజీ ఎంపీపీ గుడిసె జితేందర్ యాదవ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గాయపడగా వారి నివాసంలో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీర్పూర్ గ్రామంలో ఇటీవల తాడిచెట్టు పైనుండి కిందపడి గాయపడిన గీత కార్మికుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యాన్ని తెలిపారు. నరసింహులపల్లి గ్రామానికి చెందిన చిక్కుల చంద్రన్న అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ గౌడ్,బీర్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్ జోగి రెడ్డి, సాంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మాజి ఎంపిటిసి ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**
యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలనీ భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపో యిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యావర్ రోడ్డు విస్తరణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. యావర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపడతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను చేపట్టకుండా ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటే తూతూ మంత్రంగా విస్తరణ చేపట్టి చేతులు దులుపుకున్నారని, పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు రెండు వైపులా రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుకు అడ్డుగా ఉన్న జనరేటర్ రూమును తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ




కౌన్సిలర్ తిదిలీ రాజు, నాయకులు పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లూ, బండారి మల్లికార్జున్, వేముల దేవరజం, సిరిపురం గంగారాం, గడాసు భూమన్న , కొత్తకొండ బలన్నా, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలి

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ ఇకనైనా వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు రుణమాఫీ అయిందని చెప్పి అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నవి అన్నారు.వాస్తవిక పరిస్థితులు క్షేత్రస్థాయిలో వేరేలా ఉన్నాయని ఒకసారి గ్రామస్థాయిలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించిన విధంగా రైతు పాలన కార్యక్రమం నిర్వహించి వాస్తవిక పరిస్థితులు తెలుసుకున్నట్లయితే ఇంకా రుణమాఫీ కానీ రైతుల వివరాలు తెలుస్తాయి అన్నారు. రైతులకు న్యాయం చేసిన వారవుతారని అబద్ధపు మాటలతో కాలం వెళ్లడం సరికాదని.. ఇప్పటివరకు ఎంత ఋణ మాఫీ ఎవరికి అయిందని తెలియజేయాలని జిల్లాలోని రైతులకు 60 శాంతం మాత్రమే రుణ మాఫీ అయిందని ఇంకా 40!! రుణ మాఫీ కావాల్సి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నె రాజేందర్ రెడ్డి, ఇప్ప రాజేందర్ రెడ్డి, తురగ శ్రీధర్ రెడ్డి, రాగుల లింగారెడ్డి, నోముల నర్సింహారెడ్డి, చందు,లక్ష్మారెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మ్యాంగో మార్కెట్ అధ్యక్షునిగా అమినోద్దీన్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చల్గల్ మ్యాంగో మార్కెట్లో మ్యాంగో కమిషన్ ఏజెంట్స్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల మ్యాంగో కమిషన్ ఏజెంట్స్ 80 మంది కలసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి మ్యాంగో మార్కెట్ అధ్యక్షునిగా మహమ్మద్ అమినుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అమినుద్దీన్ మాట్లాడుతూ మ్యాంగో మార్కెట్లో అభివృద్ధి పనులు కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ఏ పని ఉన్న ముందు ఉండి తాను చేయిస్తానని తెలిపారు.

## హై వోల్టేజ్ నూతన విద్యుత్ నియాంత్రికల ఏర్పాటు

**బీర్ పూర్ ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం, తుంగూరు గ్రామంలో లో వోల్టేజ్ విద్యుత్ నియంత్రికాలతో నిరంతరం విద్యుత్ అంతరాయం ట్రిప్పు కావడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయని విద్యుత్ వినియోగదారులు మండల ఏఈ శ్రీనివాస్ కు తెలియపరచడంతో తక్షణ స్పందించి సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ సిబ్బందితో నూతన హై వోల్టేజ్ విద్యుత్ నియం త్రికలను బిగించినారు. ఈ సందర్భంగా ఏ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇకనుండి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్య తొలిగి పోనున్నదని తెలిపారు. ఇంజనీర్ శ్రీనివాస్ వెంటనే స్పందిస్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రజలు తెలుపు తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బందికి శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపినారు.

# జగిత్యాల వార్త

## తైబజార్ రద్దు చేయాలని ప్రజావాణిలో వినతి

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ పట్టణంలో ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న తైజజారు టెండర్ను ఆపివేయాలని సోమవారం జగిత్యాల ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను మరియు కూరగయాలను సూదుర ప్రాంతం నుండి రైతు బజార్ కు తెచ్చి,రోడ్డు పై అమ్మకానికి వస్తే మున్సిపల్ తరుపున ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వారి పై పన్ను భారం వేస్తున్నారని, ప్రభుత్వం రైతుల పక్షాన ఇబ్బందులు లేకుండా రైతుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా దళారులు లేకుండా రైతు బజారు లో అమ్ముకొవాలని వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సింది పోయి,తిరిగి వారిపైన ఆర్థిక భారం మోపోతున్నారన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,బత్తిని నాగరాజ్,రాకేష్ నాయక్,కసవేణి రాజేష్,బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్,సాయికుమార్,కుశనపెల్లి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల ఆర్.యం.పి, పి.యం.పి ఎన్నికలు ఏకగ్రీవం

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో ఆర్.ఎంపీ. , పి.ఎంపి ఎన్నికలు ఆదివారం రోజున నిర్వహించి అధ్యక్ష ,ప్రధనకార్యదర్శి , కోశాధికారి లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్టు తెలిపారు.ఆదివారం రోజున శ్రీ లక్షి ్మ నర్సింహా స్వామి దేవాలయ ఆవరణలో, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీర్పూర్ మండల ఆర్.యం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరుపగా అధ్యక్షులు గా కంది చంద్రశేఖర్ రావు (తుంగూర్ ), ప్రధాన కార్యదర్శి గా బొల్లె శేఖర్ (తుంగూర్), కోశాధికారి గా మామిడిపెల్లి మహేందర్ (బీర్పూర్) ఏకగ్రీవంగా ఎన్నికైనరు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మండల అధ్యక్షులు మాట్లాడుతూ బీర్పూర్ మండలం లో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి వైద్య పరంగా ఏ ఆపతి వచ్చిన అందుబాటులో వుంటూ సేవా చేస్తామని ,మండల సభ్యులు మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికి ధన్యవాదములు తెలుపుచున్నామని తెలిపారుజోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్,జోనల్ ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందుపట్ల రాజేశం,జిల్లా ఉపాధ్యక్షులు కాసం మల్లేశం,జగిత్యాల డివిజన్ అధ్యక్షులు క్నట్కు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడ లక్షి ్మ నారాయణ, లు మండల ఆర్. యం. పి, పి. యం. పి సభ్యులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువా పూలమాలతో తో సత్కరించారు.

## గ్రామాల స్పెషల్ సానిటేషన్ పై ప్రత్యేక సమావేశం

**జూలపల్లి,ప్రభాతవార్త:**
జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ అనిల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ 13 గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ గ్రామ పంచాయతీల ఇంటి పన్నుల వసూలు,ఆర్థిక సంఘ నిధులపై,స్పెషల్ శానిటేషన్, వేసవికాల దృశ్య త్రాగునీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు రావు అన్నారు. మండలంలోని ఆత్మకూర్, జగ్గాసాగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను నర్సింగరావు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఆత్మకూర్ పెద్దచెరువు కట్ట మరమ్మతు పనులకు రూ. 19 లక్షలు, సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 15 లక్షలు, జగ్గాసాగర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి రూ. 3 లక్షల రూపాయలు, వడ్డెర కాలనిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 9 లక్షలు మంజూరు కాగా.. పనులను జువ్వాడి ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడం జరిగిందని, విద్యారంగ అభివృద్ధికై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అనంతరం రామ లచ్చక్కపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 60 వేల విలువ గల చెక్కును అపూర్వ గణేష్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ జుంబర్తి కాసిం, ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్, పెద్ద చెరువు అధ్యక్షుడు పసుల నర్సయ్య, నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్, తిపిరెడ్డి జీవన్ రెడ్డి, ఆత్మకూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటిపల్లి ప్రదీప్ రెడ్డి, పసుల సుమన్, పాలెపు రాజన్న, తిపిరెడ్డి నర్సారెడ్డి, మగ్గిడి భూమరెడ్డి, కానకట్టు శేఖర్, చిలివేరి విజయ్ గౌడ్, అనిరెడ్డి బాలరాజు, మాసం చిన్నరాజం, పిడుగు తిరుపతిరెడ్డి, రవి, రాజారెడ్డి, బండ రాజు, ఏలేటి రాకేష్, లక్కం గంగాధర్,

# బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున పీఎం శ్రీ పథకంలో భాగంగా గ్రీన్ స్కూల్ గా ఏర్పడడానికి ముళ్ళ కంపలతో , పొదలతో కూడి ఉఖ్నాళీగా ఉన్న వృధా స్థలాన్ని జె.సి.బి తో లెవెల్ చేయించి ఆ స్థలంలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయుటకు జగిత్యాల రాజారాం వద్ద శ్రీ పెద్ద చెప్పల ఎల్లమ్మ తల్లి వెజిటేబుల్ నర్సరీ నుండి వివిధ రకాల నారును టమాట, వంకాయ, మిర్చి మరియు కొత్తిమీర , మెంతి, పాలకూర, ఉల్లి ,విత్తనాలను కొనుగోలు చేసి నాటడం జరిగిందని, ఈ వేసవికాలంలో కూరగాయల తోటకు నీరు అందించడానికి అండర్ లైన్ పైపులు వేయడం జరిగిందని, అలాగే వాటర్ పైపును ఇవ్వడం జరిగిందని, ప్రధానోపా ధ్యాయులు జూపాక సుదర్శన్ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ యొక్క ముఖ్య ఉద్దేశం తెలియజేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పీఎం పోషన్ లక్ష్యం లో, పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థులు ఆరోగ్యవంతంగా చురుకుగా ఉండేందుకు గాను విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే అభ్యాసనంలో సంసిద్ధులు అవుతారని పీఎం శ్రీ యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఎం.ఈ.ఓ ఎస్ .నాగభూషణం మరియు మాజీ ఎంపీపీ మసర్తి రమేష్ , పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోని ,"హరిత పాఠశాల హరిత తెలంగాణ"గ్రీన్ స్కూల్లో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో తాజా ఆకుకూరలు ,కూరగాయలు అందించడానికి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన మరియు ఇన్నోవేషన్ తో కూడిన చార్టుల ద్వారా విద్యార్థులకు టోపీలను తయారు చేసి మరియు ప్లే కార్డ్స్ ద్వారా నినాదాలు ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీ శ్రీలత, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మూర్తి, సి ఆర్ పి సురేష్ ,మరియు ఉపాధ్యాయులు ఎం. రమాదేవి ,భోగ నాగరాణి, బి . స్వరూప, బి .లలిత, బి .మోనిక , తో పాటు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయుటలో సహాయంగా స్కావెంజర్ లక్ష్మి , వంట సిబ్బంది మల్లవ్వ లక్ష్మమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మహాలక్ష్మి ఆలయంలో హుండీ లెక్కింపు

మంథని ప్రభాతవార్త:

స్థానిక శ్రీ మహాలక్ష్మి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ మేనేజర్ రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే హుండీ లెక్కింపు కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రేపు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జి 1 ఆధ్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ ఆయుర్వేద స్పెషలిస్టు డాక్టర్ విశ్వనాథ మహర్శిచే స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు తెలిపారు. మెడికల్ క్యాంపులో వివిధ రకమ్ములెన ఆనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, ధ్కైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీల వ్యాధులు, ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధులకు కోసం ఈ వైద్య శిబిరం నిర్వహించుచున్నట్లు తెలిపారు. వివరాలకు 98495 74706 సంప్రదించాలని, ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామాల స్పెషల్ సానిటేషన్ పై ప్రత్యేక సమావేశం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ అనిల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ 13 గ్రామపంచాయతీల్లో ఎల్‌ఆర్‌ఎస్ గ్రామ పంచాయతీల ఇంటి పన్నుల వసూలు, ఆర్థిక సంఘ నిధులపై, స్పెషల్ శానిటేషన్, వేసవికాల దృశ్య త్రాగునీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

జూలపల్లి,ప్రభాతవార్త:



16 మార్చి ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ మైదానంలో జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో తేలుకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జి. మణిక్రాంత్ 9వ తరగతి, సాన్వి శ్రీ ఏడవ తరగతి విద్యార్థులు!!100 మీటర్లు, 400మీటర్స్ పరుగుపందంలో పాల్గొని హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జూలపల్లి మండల ఎంఈఓ సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రవీందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, మహేష్, శ్రీనివాస్, రజిత, వ్యాస కృష్ణ, గోపాల్, ఎం. శ్రీనివాస్, రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, శారదా, సతీష్ సిఆర్పి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

చందుర్తి, మార్చి 17 ప్రభాతవార్త:


చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అతి పురాతనమైన శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శివాలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 10 గంటలకు స్వామివారి కళ్యాణాన్ని శైవగమ పండితులు కొమ్మలపల్లి సంపత్ కుమార్ శర్మ, పోరండ్ల అనిల్ శర్మ, వంశపర అర్చకులు తమ్మల భద్రయ్య శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పుల్కం దేవయ్య నర్సవ్వ దంపతులు పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. జక్కు లింగారెడ్డి మంజుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక అర్చకులు తమ్మాల అనిల్ శర్మ, ప్రవీణ్ శర్మల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### ఇసుక లారీ, ట్రాక్టర్ పట్టివేత

### సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి, ప్రభాతవార్త:






మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. ఇసుకను దొంగతనంగా, ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఒక లారీ, ఒక ట్రాక్టర్ ను పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కలిసి సోమవారం పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. అక్రమ ఇసుకతో లారీ జగిత్యాల వైపు నుండి మెట్పల్లికి వస్తుండగా.. పాత బస్టాండ్ వద్ద, జగ్గసాగర్ నుండి ట్రాక్టర్ లో అక్రమ ఇసుకతో వస్తుండగా జగ్గాసాగర్ శివారులో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టుకొని, తదుపరి చర్య నిమిత్తం మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. రెవెన్యూ ఆర్ఐ ఉమేష్ ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కిరణ్ కుమార్ లారీ, ట్రాక్టర్ ల యజమానులు, , డ్రైవరు లపై కేసు నమోదు చేసి, తదుపరి చర్య నిమిత్తం ఇసుక లారీని ట్రాక్టర్ ను మండల రెవెన్యూ అధికారికి, లారీ, ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ లను కోర్టుకు పంపబడునని తెలిపారు.

## ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్స్ బహుకరణ

సారంగాపూర్ ప్రభాత వార్త :

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామం లో ని జెడ్ పి హెచ్ యస్ ఉన్నత పాఠశాల పదో విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్న సందర్భంగా వారి అవసరాల కోసం రైటింగ్ ప్యాడ్స్ ను మాజీ వార్డ్ సభ్యులు బేర మహేష్ వారికి సోమవారం అందజేసారు వారితో మిత్ర బృందం పూరెల్ల శ్రీనివాస్ గుజ్జేటి మల్లేష్ లెక్కల శేఖర్ బుర్ర సతీష్ గౌడ్ బాస మల్లన్న పాఠశాల విద్యార్థుల బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగ మధుసూదన్ , సీనియర్ ఉపాధ్యాయులు తోట రాజేశ్, శరత్ బాబు, మహేష్, వెంకటేశ్వర్, రవీష్ కుమార్, శివాకర్, రాజేష్, శ్రీకుమార్, చి. హెచ్. రమేష్, రాము, సరంజామా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త



## కెసిఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు హాజరై బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డి ఎలాంటి తప్పు చేయకున్నా చిన్న సంఘటనను ఆధారంగా చేసుకొని అసెంబ్లీ సెషన్ కు రాకుండా సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా వీరి దిష్టిబొమ్మలను స్వయానా మంత్రులే ముందుండి దగ్ధం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలంలో కూడా కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మలు దగ్ధం చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వాటిని కప్పు పుచ్చుకోవడానికి మా నాయకుల పై అబాండాలు మోపుతూ ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూస పెల్లి సరస్వతి, వలకొండ వేణుగోపాలరావు, వెంకటరమణారెడ్డి, చంటి యాదవ్, కృష్ణారెడ్డి, నవీన్ రావు, అమర్ రావు, తిరుపతి, దేవేందర్ యాదవ్, మహేష్ యాదవ్, కొమురయ్య, ప్రేమ్ కుమార్,కదారి నవీన్, తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటల పరిశీలన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సాగు నీరు లేక ఎండిపోతున్న పంటలను బిజెపి నాయకులు సోమవారం పరిశీలించారు. 11/6 కాలువ పనులు పూర్తి చేయలని రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతులకు బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు సంఘీభావం తెలిపారు. పెద్ద లింగాపూర్ గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11/6 కెనాల్ పూర్తి చేస్తే రైతుల పొలాలు పొట్ట దశలో ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు .కన్నీరు పెట్టుకున్న రైతులను ఓదార్చారు. ప్రభుత్వం కావాలని ఒక కక్ష సాధింపు చర్యగా పనిని పెండింగ్ పెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం కృష్ణ, కుడుముల శ్రీహరి, మారవేణి రాజు, మరియు రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు హంగామా

ముస్తాబాద్ - ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకను స్వస్తి పేరిట సోమవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి విద్యాసంస్థలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వారికున్న అనుభవాలను,వారితో గడిపిన జ్ఞాపకాలన ప్రొజెక్టర్ పై చూపించారు.ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్,ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్,లక్ష ్మణ్, శ్రీమతి,జ్యోతి రాణి, జోత్స్న, ప్రజల,ప్రసాద్, శ్రీనివాస్, గోవర్ధన్,వీరస్వామి,రాజశేఖర్ లు విద్యార్థినీ విద్యార్థులు

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కు దుర్వినియోగం చేసిన వ్యక్తుల అరెస్ట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సాయ నిధి చెక్కుల దుర్వినియోగానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సోమవారం తెలిపారు.వివరాల ప్రకారం మండలానికి చెందిన లబ్ధిదారుల చెక్కులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఇల్లంతకుంటకు చెందిన వినయ్ ద్వారా పంపించారు. రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన అంతగిరి శ్రీనివాస్ అనే వ్యక్తి కె రవి అనే లబ్దిదారుని పేరున వచ్చిన చెక్కు కాకుండా 60 వేల మరో చెక్కును అతని పేరు కలిగి ఉండడం తో శ్రీనివాస్ నాకు తెలిసిన వ్యక్తి అని వినయ్ దగ్గరి నుండి తీసుకొని వెళ్లి రహీంఖాన్ పేట గ్రామానికే చెందిన కె. రవి అకౌంట్ లో వేశారు. రవి ఖాతాలో జమ చేసినందుకు గాను కొన్ని డబ్బులు ఇస్తా అని చెప్పి ఇద్దరు కలిసి అకౌంట్ లో వేసిన చెక్కు డ్రా చెయ్యడం జరిగిందన్నారు. వచ్చిన మొత్తం నుండి రవి 20 వేలు తీసుకొని మిగతా 40 వేలు శ్రీనివాస్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి విషయం పై క్యాంపు కార్యాలయం వ్యక్తి గత సహాయకులు డోలి సాయికృష్ణ పిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. రవి నుండి 20 వేలు, శ్రీనివాస్ నుండి 40 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి,గౌరీ శంకర ఆలయాల చైర్మన్లు ఏకగ్రీవం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలంలోని గాలిపల్లిలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామీ,గౌరీశంకర ఆలయాల చైర్మన్లను గ్రామస్థులు సోమవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సింగిరెడ్డి నారాయణ రెడ్డి, సుధగోని వెంకటేశంగౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులుగా పిల్లి బాలవ్వ, మిట్టపెల్లి భాగ్యలక్ష్మి ్మ,బద్ధం సుగుణ, పర్శరాంగారి లక్ష్మి ్మ, అచ్చయ్యగారి లచ్చిరెడ్డి, తాళ్లపెల్లి రమేష్ గౌడ్,పొన్నాల శ్రీనివాస్,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఫీసు సంజీవ రెడ్డి, సింగిరెడ్డి రమణారెడ్డి లు ఎన్నికయ్యారు. ఆలయాలలో జరిగిన ఉత్సవాలకు ఆధాయ వ్యాయాలపై,ఆలయాలాభివృద్ధిపై, ఉగాది, శ్రీరామ నవమి, మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకునేలా గ్రామస్థులు, భక్తులు భాగస్వామ్యం కావాలని కోరారు.అనంతరం నూతన చైర్మన్లను సన్మానించారు.ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి శ్యామాలదేవి,మల్లుగారి దేవేందర్ రెడ్డి,కుంభం సూర్యనారాయణ, తాటికొండ అంజయ్య,బద్ధంఎల్లారెడ్డి, బట్టు శ్రీనివాస్, కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

## నామాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

ముస్తాబాద్-ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ పోత్గల్ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని చైర్మన్ తలారి రాణి నర్సింలు,వెటర్నరీ డాక్టర్ శ్రీమతి నిఖిల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు వాతావరణ పరిస్థితులు వచ్చే రోగులు వాటికి నయం కా వడానికి పశు వైద్య ఆసుపత్రికి సంప్రదించాలని కోరారు .పశు పెంపొందకు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు మందులు టీకాలు గర్భణదారణ పలు సమస్యలు వంటి పలు సూచనలు చేసి వాటిని వాడే విధానం చెప్పుతూ మందులు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని ప్రజా ప్రతినిధులు పశు వైద్యాధికారి నిఖిల కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెస్ డైరెక్టర్ సదుపాట్ల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్రెడ్డి డిసిసి కార్యదర్శి కొండం రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల రాంరెడ్డి డైరెక్టర్లు మారూపాక శంకర్, కదిరే సత్య గౌడ్ , రాగం కొమురయ్య, నల్ల బుచ్చయ్య, బద్దిపడిగే ప్రతాప్ రెడ్డి కుంబల యాదగిరి రెడ్డి కార్యదర్శి హరినాథ్ గోపాల మిత్ర సిబ్బంది భాస్కర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

గంభీరావుపేట,ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారము 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్య నేర్పిన గురువుల సూచనలు పాటిస్తూ ఎక్కువ మార్కులు తెచ్చుకొని పాఠశాల పేరు నిలబెడతామని విద్యార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి గంగారాం మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులు శ్రద్ధగా చదివి పది పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన ఆటపాట పలువురిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా



స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ పోటీలు

**- సెమీస్ కు చేరిన కరీంనగర్ జిల్లా జట్టు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హోరాహోరీగా సాగుతున్న సీనియర్ క్రీడాకారుడు మోటపోతుల రమేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి 8వ జిల్లా సీనియర్ మెన్ హాకీ పోటీలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో సోమవారం తుది అంకానికి చేరుకున్నాయి. కాగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ, హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావులు క్రీడాకారుల వద్దకు వెళ్ళి కరచలనం చేసుకోని వారిలో స్ఫూర్తిని నింపారు. కరీంనగర్ వర్సెస్ మెదక్, హైదరాబాద్ వర్సెస్ నిజామాబాద్ జట్టు సెమీ ఫైనల్స్ కు చేరాయి. మంగళవారం ఉదయం ఏడు గంటలకు సెమీ ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్ తెలిపారు. ఈ మ్యాచ్ కు సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. సోమవారం జరిగిన మ్యాచ్ లో గ్రూప్ - ఎ లో వరంగల్ వర్సెస్ ఖమ్మం తలపడగా ఖమ్మం పై వరంగల్ జిల్లా జట్టు 9 -1తో గెలుపొందింది. హైదరాబాద్ వర్సెస్ రంగారెడ్డి జిల్లా తలపడగా హైదరాబాద్ 4-3 తో విజయం సాధించింది. వరంగల్ వర్సెస్ కరీంనగర్ జిల్లా జట్లు తలపడగా కరీంనగర్ 1-0 తో విజయం సాధించింది. ఖమ్మం వర్సెస్ రంగారెడ్డి జట్లు తలపడగా 1-0 రంగారెడ్డి విజయం సాధించింది. గ్రూప్ బి లో నల్గొండ పై మహబూబ్‌నగర్ 16-2 తో విజయం సాధించింది. అదిలాబాద్ పై నిజామాబాద్ 2-0 విజయం సాధించింది. మెదక్ పై మహబూబ్‌నగర్ జట్టు 3-1 తో విజయం సాధించింది. నల్గొండ పై నిజామాబాద్ 12-2 తో విజయం సాధించింది. అదిలాబాద్, మెదక్ చెట్లు తలపడగా చేరొక రెండు గోల్స్ చేసి డ్రాగా ముగించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ సెక్రటరీ సర్దార్ సురేందర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు పవన్ కుమార్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి శ్రీనివాస్, భీమగోని సురేష్, టి. శ్రీనివాస్, బి. తిరుపతి గౌడ్, వేముల రవి కుమార్, శ్యాం సుందర్, సజ్జు, రమేష్, సాయి కృష్ణ, రాజేష్, విక్రం, సాంబ, కరీంనగర్ జిల్లా జట్టు కోచ్ ఎం. రాజేష్, మేనేజర్ వినయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 113 దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించారు. అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. .

## పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ రాములు కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు , ఆర్.ఐ కిరణ్ కుమార్, ఆర్ ఎస్ ఐ సుమన్ పాల్గొన్నారు..

## ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ రద్దు చేయాలని కలెక్టర్ కు ఎమ్మెల్సీ లేఖ

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ పట్టణం మున్సిపల్ పరిధిలోని రైతులు, రైతు కూలీలు ,తోపుడు బండ్ల చిరు వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు తై బజార్ రద్దు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. రైతులు, కూరగాయల విక్రయదారులు, రైతు కూలీలు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులపై తై బజార్ చిట్టి వసువులతో ఆర్థిక భారం పడకూడదనే సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితమే జగిత్యాల మున్సిపల్ పరిధిలో తై బజార్ చీటీ పన్ను భారం లేకుండా వసూళ్లు నిలిపివేసారని లేఖలో తెలిపారు. తై బజార్ రద్దు కోరుతూ రాయికల్ మున్సిపల్ కమిషనర్ లేఖ పంపినట్లు వివరించారు

## మానవత్వం చాటుకున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**- క్షతగాత్రులను సొంత వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే... శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన దండు కొమురయ్య (55) మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్‌ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు, కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కళ్ళ ఎదుట జరిగిన ప్రమాదాన్ని తట్టుకోలేక తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన నరేందర్ రెడ్డిని స్థానికులు, పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణికి 253 ఫిర్యాదులు

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త

:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 253 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రపుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పారమితలో ఘనంగా ఆరంబ్ " వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో "ఆరంబ్" అనే పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతికి మానవాళికి మధ్య ఉన్న బంధాన్ని తెలిపే నృత్య ప్రదర్శన, జంతువుల గొప్పతనం తెలిపే నృత్య ప్రదర్శన, ప్రకృతి యొక్క గొప్పతనాన్ని తెలిపే ప్రదర్శన, అందమైన ప్రకృతిని ఏవిధంగా చిన్నాభిన్నం చేస్తూ, ఎలాంటి కష్టాలు కొని తెచ్చుకుంటున్నామో కళ్ళకు కట్టినట్టు చిన్నారులు తమ నృత్య ప్రదర్శన ద్వారా చూపించి, వివరించి అందరి మనసులను ఆకట్టుకున్నారు. చిన్నారులు సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్దులను చేశాయి. ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, అందమైన ప్రకృతిని మనం ఎలా కాపాడుకోవాలన్నారు.భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చిన్నారులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. మారుతున్న టెక్నాలజీని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ముున్ముందుకు వెళ్లాలని, నేటి సమాజానికి విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఆ క్రమంలో పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వ వలసిన మానసిక ప్రోత్సాహం గురించి తగిన సలహాలు సూచనలు ఇస్తూ, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్వి.రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ఠ, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థలో సమీక్ష సమావేశం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణం అనుమతులు, కోర్టు సమస్యలు, ప్రకటన బోర్డుల ఏరియర్స్ చెల్లింపులు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.అధికారులకు పలు సలహాలు, సూచనలు చేస్తూ.... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... కోర్టు అనుమతులు ఇచ్చిన అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్ పెండింగ్ లేకుండ డిమాల్యూషన్ చేయాలని ఆదేశించారు. కోర్టు సమస్యలు ఏమున్న పెండింగ్ లేకుండ క్లీయర్ చేయాలని కోరారు. నగరంలోని ప్రకటన బోర్డులకు సంబంధించిన ఏరియర్స్ ( టాక్స్) చాలా కాలంగా చెల్లించకుండా ఉన్న వారికి నోటీసులు ఇచ్చి 3 రోజుల గడువు అనంతరం ప్రకటన ఏరియర్స్ కట్టని, బోర్డులను తొలగించాలని ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులకు బల్క్ ఎస్ ఎమ్ ఎస్ తో పాటు ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందించి, కట్టించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. 31 వ తేది గడువు లోగా ప్రభుత్వం ఇచ్చిన రిబెట్ అవకాశం వినియోగించుకొని ప్లాట్లను క్రమబద్దీకరించుకునే అధికారులు తగిన చర్యలు తీస్కోవాలన్నారు. అనుమతులు లేని భవన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరంలో సీఎన్ డీ వేస్టు కలెక్షన్ కు కలెక్షన్ చేసే మెటిరియల్ బట్టి ఫీజు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి ఎండీ బషీర్, వేణు, టీపీఎస్ లు రాజ్ కుమార్, సంధ్య, లైజన్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ ను కలిసిన ఉపాధ్యాయులఎమ్మెల్సీ మల్క కొమరయ్య

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు వివరించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు.



## మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త

:జిల్లాలోని మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్యను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనం ఢీకొట్టింది. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన దండు కొమురయ్య మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్,దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు, కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## బిసిలకు అండదండ కాంగ్రెస్ ప్రభుత్వం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని,అందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం లభించడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి బీసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సాహసోపేతంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. కులగనన సర్వే వల్ల తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్రం లో 56.36శాతంమంది బీసీలు ఉన్నారని చెప్పారు.

## సెయింట్ జార్జ్ లో గ్రాడ్యుయేట్ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సిబియస్ఈ) వేదికగా సెయింట్ జార్జ్ నినోస్ రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి బ్రాంచల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కరీంనగర్ జిల్లా లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేశం,సెయింట్ జార్జ్ ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ఇన్చార్జిలు సంగీత,సంధ్య, స్వప్నలు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.క సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించి, కిండర్ గార్డెన్2 విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు..

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

చిగురు మామిడి, ప్రభాత వార్త:

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ నిధులచే ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పీఎంశ్రీ కింద 22 పాఠశాలలు ఎంపిక అయ్యాయని అందులో చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూరు పాఠశాల ఒకటని గుర్తు చేశారు. పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రీ ప్రైమరీ 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యా శాఖ ధికారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పావని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియ బసిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భవాని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, లావణ్య,సిఆర్పి శ్రీవాణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను సహించేది లేదు

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పేర్కొన్నారు. బోయినిపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయిన యువకులు, జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ బురుగుల నందయ్య పై అక్రమంగా కేసు పెట్టడం, దానికి పోలీసులు కూడా కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరించి అరెస్టు చేసి స్టేషన్ కి తీసుకు వెళ్ళడం చాలా దారుణం అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకొని హుటా హుటిన పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్ఐ తో మాట్లాడి మాజీ సర్పంచ్ ని అక్రమంగా అరెస్టు చేయడం పద్ధతి కాదని అన్నారు. అందరిని సమానంగా చూడాలి కానీ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారు అంటూ పోలీసుల పై మండిపడ్డారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేసిన పట్టించుకోని పోలీస్ వ్యవస్థ ఒక రాజకీయ పార్టీల వారీగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇంకోసారి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ అరెస్టులు, కేసులు పెడితే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ డైరెక్టర్ ముద్దం రవి, భీమనాతుని రమేష్, నాగుల శ్రీనివాస్, అనిల్ కుమార్, బొజ్జ ప్రభాకర్, కమల్ గౌడ్, సాగర్, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజంలో వెలుగులు నింపాలి

ఎంఈవో హేమలత..
36సంవత్సరాల పాటు ఉద్యోగ
ధర్మం నిర్వర్తించిన.. జోగు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



సమాజంలోని అన్ని రంగాలలో సమున్నతమైన అభివృద్దిని సాదించాలంటే.. తరగతి గదుల్లో ఉపాధ్యాయుడు, చేసే దిశ, నిర్దేశం సమాజంలో వెలుగులు నింపుతుందని జమ్మికుంట మండల విధ్యాధికారిని హేమలత అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల (ఇంగ్లీష్) ఉపాధ్యాయునిగా మండలంలో 36 సంవత్సరాల పాటు తన ఉపాధ్యాయ వృత్తిని సామాజిక బాధ్యతగా గుర్తించి, వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆంగ్ల భాషపై అక్షరదానం చేసిన జోగు సారంగపాణి నేటి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమని ఎంఈవో హేమలత కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అధ్యక్షత వహించిన పదవి విరమణ సమావేశానికి జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, హుజురాబాద్, కమలాపూర్ మండలాల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం పదవి విరమణ పొందుతున్న జోగు సారంగపాణి, ఆయన సతీమణి సమ్మక్కను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆశేశంగా తరలివచ్చిన ఉపాధ్యాయులను, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ఎంఈవో హేమలత మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయునిగా జమ్మికుంట మండలంలో విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రుల్లో సస్తుర స్థానం ఏర్పరుచుకున్న జోగు సారంగపాణి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సారంగపాణి సహనశీలుగు, సౌమ్యుడు, నిత్య విద్యార్థిగా తెలియని విషయాలను తెలుసుకుంటూ, విద్యార్థులకు ఒక దిక్సూచిగా నిలిచి, ఆదర్శ ఉపాధ్యాయుడిగా మన్నలను పొందిన సారంగపాణి, ఉపాధ్యాయ లోకానికి ఆదర్శ మన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన జోగు సారంగపాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఒకటోవ తరగతి నుండి 10వ తరగతి వరకు కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి, చదవుకునే ఆర్థిక స్థోమత లేక, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రైవేట్‌లో చదివి ఉత్తీర్ణత పొంది బిఈడి చదవడం వల్ల ఉపాధ్యాయునిగా ఎంపికై విద్యార్థులే తన ఆత్మ బంధువులుగా మనస్సులో నింపుకుని, తాను చేపట్టిన ఉపాధ్యాయ వృత్తికి శక్తివంచన లేకుండా సేవలందిచానని, ఆంగ్ల విద్యలో రాణించిన ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ రోజు ఉన్నత స్థాయిలో రాణించడం తనకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. 36సంవత్సరాల పాటు తనకు సహాయ సహాకారాలకు అందించిన తోటి ఉపాద్యాయుని, ఉపాధ్యాయ మిత్రులకు, అధికారులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వందలాది మంది అభిమానులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పాఠశాల బాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కాల్వశ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, మాజీ మండల విద్యాధికారి తాటిపాముల భావనరుషి, మండల పిఆర్‌టియు అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, నాయకులు ఐలయ్య యాదవ్, ఉపాధ్యాయ సంఘాల మాజీ నేతలు తూముల మోహన్‌రావు, బి రామనాథంలతో పాటు ఉపాధ్యాయులు రమేష్‌చార్య, సతీష్, సారయ్య, రమాదేవి, వెంకటేశ్వర్లు, ఐలయ్య, భాగ్యలక్ష్మి, రమాకుమారి, శ్రీనివాస్, వీరచారి, శ్రీలత, అశోక్, లావణ్యలతో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 105 గ్రాముల గంజాయి పట్టివేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

105 గ్రాముల గంజాయిని పట్టుకున్న సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ శివారులో గల ఇటుక బట్టీ ల తయారీ కంపెనీ వద్దకు ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్మడానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు వస్తున్నారని సమాచారం రాగా పోలీస్ సిబ్బందితో తడగొండ గ్రామ శివారులో గల ఇటుక బట్టి వద్ద రెక్కి నిర్వహించి చాకచక్యంగా ముగ్గురు యువకులను పట్టుకొని వారి వద్ద నుంచి 105 గ్రాముల బరువు గల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గంజాయి 2625 రూపాయల విలువ గలదని పేర్కొన్నారు. ఈ గంజాయిని పంచనామ రాసుకొని ముగ్గురు యువకులను వారి వద్ద స్వాధీనం చేసుకున్న 105 గ్రాముల గంజాయిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలోని 10వ వార్డులో మహిళలు ఖాళీ బిందెలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా వార్డులో నల్లా నీరు రాక పంట పొలాల వద్ద ఉన్న మోటార్లను ఆశ్రయించాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వార్డులో ఎదరవుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# వల్భాపూర్ లో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణలు, వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, తిరుపతి రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఏఈ కల్పన అన్నారు. నీటి సమస్యపై గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు పోగా, వెంటనే ఆయన స్పందించి అధికారులను గ్రామానికి పంపారు. దీంతో నీటి సమస్యపై అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ కల్పన మాట్లాడుతూ గ్రామంలో ఎదురవుతున్న నీటి కొరతను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట డిఈ శ్రీనివాస్, గ్రామస్తులు కుంట శ్రీనివాస్, వినయ్, భాస్కర్, వెంకన్న, కాంగ్రెస్ నాయకులున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్త్రీ శక్తి సోలార్ కంపెనీ డైరెక్టర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి ఓదన్న వీణవంక మండల కో ఆర్డినేటర్‌గా పనిచేస్తూ వృత్తిరిత్యా కరీంనగర్ కార్యాలయానికి ఆర్టీసీ బస్సులో వెళ్తున్న క్రమంలో గుండెపోటుతో మృతి చెందాడు. స్త్రీ శక్తి సోలార్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్, దయాకర్ ఆధేశాల మేరకు రాష్ట్ర స్థాయి ఉద్యోగులు, జిల్లా స్థాయి ఉద్యోగులు, మండల కో ఆర్డినేటర్లు అంత్యక్రియలలో దహనసంస్కారాలకు తక్షణ సహాయం అందిజేసి, ఒకిరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. సోమవారం మృతి చెందిన ఓదన్న ఇంటికి స్త్రీ శక్తి సోలార్ కంపెనీ రాష్ట్రస్థాయి ఉద్యోగులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన ఉద్యోగులు, మండల స్థాయి ఉద్యోగులు ఓదన్న చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నగదు రూపేనా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసారు. మృతి చెందిన ఓదన్న చిన్న కూతురు పుష్పకు ఇచ్చిన మాట ప్రకారం వీణవంక మండలం ఆఫీసులో పనిచేయుటకు ఉద్యోగ అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందజేసారు. స్త్రీ శక్తి సోలార్ కంపెనీ ఓదన్న కుటుంబానికి, అందులో పనిచేసే ఉద్యోగులకు ఎల్లవేళలో అండగా ఉంటుందని మేనేజింగ్ డైరెక్టర్ భరోసా ఇచ్చారు.

# కుష్టు వ్యాధీ రహిత జిల్లాగా నిలబెట్టాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



జిల్లాలోని, మండలాల్లోని ప్రజలు స్క్రీనింగ్ పరీక్షలకు సహకరించి కుష్టు వ్యాధి రహిత జిల్లాగా నిలబెట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత కోరారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని ఎన్సిడి(నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం) సమీక్ష, ఎల్సిడిసి సర్వే(కుష్టు వ్యాధి, స్పర్శ లేని రాగి మచ్చలపై) 13 మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్వే 14 రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్పర్శ లేని మచ్చలపై స్క్రీనింగ్ పరీక్షలు ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా నిర్వహిస్తారని, కుష్టు లక్షణాలు, స్పర్శ లేని రాగి మచ్చలను నిర్లక్ష్యం చేయరాదని, అంగవైకల్యం రాకముందే చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఏఎన్ఎం, ఆశాలకు పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంజిల్, ఆల్ఫ్రెడ్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త:

సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జవ్వాజి కుమార్, మాజీ వార్డు మెంబర్లు తాళ్లపల్లి గణేష్, ఎలగం రవి, రహమతుల్లా రఫీ, గుంపుల జైపాల్ తో సహా 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరామని మాజీ సర్పంచ్ జవ్వాజీ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, పుల్లూరి శ్రీనివాస రావు, పోడేటి బిక్షపతి, కేత్తే రవి, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, పైసా శరత్, తోట శంకర్, కుక్కల ఓదెలు, తాజుద్దీన్, కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**పోలీసులు నేతల మధ్య తోపులాట**

**జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సస్పెన్షన్ రాజ్యాంగ విరుద్ధం**

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి**





**చొప్పదండి ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా నిరసనలు తెలిపితే అరెస్టులు చేయడం దారుణమని, అధికార పార్టీ జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేస్తే వారిని అడ్డుకోని అరెస్టు చేయని పోలీసులు తాము ప్రతిపక్షంలో ఉండి శాంతియుతంగా నిరసనలు తెలిపితే మమ్ములను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి నియోజకవర్గం లోని తెలంగాణ చౌరస్తాలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతుంటే చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో పోలీసులు అక్కడికి చేరుకొని బలవంతంగా ఏనుగు రవీందర్ రెడ్డి తో పాటు బి ఆర్ ఎస్ కార్యకర్తలను అరెస్టు చేసే క్రమంలో రవీందర్ రెడ్డి పోలీసులతో వాగ్వి వాదానికి దిగారు తాము శాంతి యుతంగా ఆందోళన చేస్తున్నామని అన్నారు. నాయకులను అరెస్టు చేసి చొప్పదండి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తాము శాంతి యుతంగా నిరసనలు తెలుపుతున్నామని కానీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యను చేపడుతుందని, మాకు కనీసం నిరసన తెలిపే హక్కు లేదా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల పక్షాన నిలిచేందుకు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసే క్రమంలో నిర్దాక్షిణ్యంగా అసెంబ్లీ నుండి బహిష్కరించడం దారుణమని, ఇది పూర్తిగా ప్రజా స్వామ్యానికి వ్యతిరేకం అన్నారు. శాంతియుతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తమపై ఎన్ని కేసులు పెట్టిన తాను ప్రజల పక్షాన నిలుస్తూనే ఉంటామని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. అరెస్ట్ అయిన కార్యకర్తలను నాయకులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పోలీస్ స్టేషన్కు చేరుకొని అరెస్టు అయిన నాయకులను విడిపించారు. ఈ కార్య క్రమంలో మినుపాల తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, యువజన సంఘాల సమితి అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్, మారం యువరాజు యాదవ్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, బిసవేణి రాజశేఖర్, సిపెల్లి గంగయ్య, ఎండి జహీర్, కొత్తూరి నరేష్, నరేష్ రావణ్, స్వామి, పంబాల రవితేజ, మొత్తం కుమార్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

## ప్రజా సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**రాష్ట్రంలో దిష్టిబొమ్మల నాటకం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ**



**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్రలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ రెండు చేతులు కలిపి ప్రజాలను మోసం చేస్తు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసన సభ్యుడు జగదీశ్వర రెడ్డి దిష్టి బొమ్మ లను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం ఇటు బి ఆర్ ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరుగుతుంది తప్ప ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో ఒకటైన రైతు రుణమాఫీ పూర్తి చేయకపోవడం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోవడం వితంతుల ఆసరా పెన్షన్లను మంజూరు చేయకపోవడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు ఇరు పార్టీలు చేసే నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజల బుద్ధి చెప్తారని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.

## విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానాపురం చందు**



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు పరీక్షల భయాన్ని విడాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను ఆచరించి మంచి మార్గాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే అనుకున్న ఫలితాలను సులువుగా పొందవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో అర్నకొండ అధ్యక్షులు గడమల గంగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మచ్చ రమేష్ జక్కుల అనిల్ కుమార్ ఇరుకుల్ల సంతోష్ జనార్ధన్ బండారి రమేష్ పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వేడుకలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు అనేక విషయాలపై అవ గాహన కల్పించారు పరీక్షలు భయాన్ని చూడాలని సూచించారు ధైర్యంగా పరీక్ష రాయడానికి తీసుకోవలసిన మెలుకువలు తెలియజేశారు అనంతరం విద్యార్థు లకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు విద్యార్థులు ఆనందంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి మాధవరావు శారద సంఘనభట్ల సురేందర్ సముద్రాల అంజయ్య సుంకే ఉమాదేవి బండపల్లి మల్లికార్జున్ సిఆర్పిలు సురేందర్ రమేష్ పాల్గొన్నారు

## రైతులకు అందుబాటులో మార్కెట్ కమిటీ సేవలందిస్తాం

**ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్**



**మల్యాల, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అన్ని విధాల అభివృద్ధి పరిచి రైతులకు అందుబాటు లో సేవలు అందిస్తామని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, సోమవారం మార్కెట్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ , మార్కెట్ కమిటీలు అభివృద్ధి పనులను పూర్తి చేసి, రవి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు, సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, ఏఎంసి ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి సభ్యులు సత్యమ్మ, జలంధర్, స్వామి రెడ్డి, పాపిరెడ్డి మారుతి ,శేఖర్ రెడ్డి ,లింగయ్య సాగర్, మల్లేశం, రాయమల్లు , మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి, సూపర్వైజర్ శ్రీదేవి,వర్తకులు గందె కోటేశ్వర్, రవీందర్ పాల్గొన్నారు

## చర్మ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**చొప్పదండి ప్రభాతవార్త,** చర్మ వ్యాధుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన చొప్పదండి ప్రభుత్వాసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి అన్నారు ఈ మేరకు జిల్లా వైద్యాధికారి జిల్లా అదనపు వైద్యాధికారి ఆదేశాల మేరకు లెప్రసి ప్రజల పట్ల సర్వే నిర్వహించి మాట్లాడారు ఈ సర్వే ఈనెల 17 నుండి 30 వరకు కొనసాగుతుందని తెలిపారు చర్మవ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు తప్పకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి శ్రీదేవి ఆశా వర్కర్లు వనజ వసంత తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీల వర్గీకరణ అయ్యాకే ఉద్యోగ నియామకాలు జరపాలి



**మల్యాల, ప్రభాతవార్త** అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలనిడిమాండ్ చేస్తూ సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు నలువాల సంజీవ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నక్క రాజయ్య , బెజ్జంకినరసయ్య మండల ఉపాధ్యక్షులు మోత్కుల నరసయ్య, మల్యాల ఈశ్వర్ ,మల్యాల నారాయణ ,తెడ్డు సురేష్, న్యాయవాది బో ల్లి కిషన్, రమేష్ తోడేటి బాబు పాల్గొన్నారు

## మల్యాల లో కెసిఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు సోమవారం భారత రాష్ట్ర సమితి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు,అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడమే కాకుండా,కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడం , మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసిఆర్ పై కూడా అనుచిత వ్యాఖ్యలు సీఎం చేయడం కాంగ్రెస్ నాయకుల వైఖరి అనుచిత వ్యాఖ్యలపట్ల బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మల్లెల పట్టణ అధ్యక్షులు గడ్డం రాజేశం, మాజీ ఉపసర్పంచులు పోతరాజు శ్రీనివాస్, కొండబత్తిని త్రినాథ్, తిరుపతి గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్లూరి అనిల్ రెడ్డి, పోచమల్ల ప్రవీణ్, బాలే సంజీవ్, గుర్రం మల్లేశం గౌడ్, మిట్టపల్లి దశరథం, మిల్కూరి మల్లారెడ్డి, యూత్ నాయకులు గుడిసె రవి, మల్యాలగణేష్, చందు, పాల్గొన్నారు

# సౌర విద్యుత్ ఆధారిత గీజర్లను ఏర్పాటు చేయండి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యార్థుల సౌకర్యార్థం సౌర విద్యుత్ ఆధారిత గీజర్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ శాసన సభలో గురుకులాల నిర్వహణపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు వేకువజామున లేచి చన్నీళ్లతో స్నానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే అన్ని హాస్టళ్లలో గీజర్లను అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని గురుకులాల్లో ఇప్పటికే సౌర విద్యుత్ ఆధారిత గీజర్లు ఉన్నప్పటికీ, చాలా స్కూల్స్‌లో ఈ సదుపాయం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గీజర్లను ఏర్పాటు చేయాలి శాసన సభ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు.

# ఎండ తీవ్రత,పరిసరాల పరిశుభ్రత,ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రం 4వ,వార్డు కుమ్మరి గడ్డ వార్డులో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత పై, మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక



సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ర్యూసీ లావణ్య కిన్నెర శ్రీలత అనుముల శిరీష మరియు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## బండపల్లి లో చలివేంద్రం ప్రారంభం

చందుర్తి,మార్చి 17: ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కుమ్మరి దయాకర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఆవరణలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేయగా గ్రామస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ముందుకు వచ్చిన మాజీ వార్డు సభ్యులు కుమ్మరి దయాకర్ ను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం చంద్రయ్య, ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం మల్లేశం, బింగి స్వామి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, కొండ లక్ష్మణ్ గౌడ్, గంప పవన్, లచ్చిరెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కళ్యాణాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం అనంతరం ఆలయ పార్కింగ్ స్థలంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో భక్తులతో సందడిగా మారింది. సుమారు 50వేల మంది భక్త జనం కోసం అన్నప్రసాద పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఈవో వినోద్ తెలిపారు.

## లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్న సెస్ ఎఈ కుమార స్వామి

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సెస్ ఎఈ కుమార స్వామి అన్నారు. సోమవారంరుద్రంగి మండల కేంద్రంలోని ఎల్లయ్య కుంట ప్రాంతంలో కెపాసిటర్ బ్యాంకును సెస్ ఎఈ కుమార స్వామి అమర్చారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూగ్రామంలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది కలుగకుండా కెపాసిటర్ బ్యాంకును అమర్చడంజరిగిందన్నారు. లో ఓల్టేజ్, హై ఓల్టేజ్ ని కంట్రోల్ చేసే పవర్ ఈ కెపాసిటర్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త:

మల్యాపూర్ గ్రామంలో 7.2లక్షల రూపాయలతో 100 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఎడిఇ కె.వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 63కెవి ట్రాన్స్ ఫార్మర్‌ను లోడ్ పెంచుతూ 100కెవి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను చెరువు నుండి సురక్షి తంగా మండలంలో ఎరెక్షన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ సిహెచ్.వంశీకృష్ణ తదితరులున్నారు.

## వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి

**చందుర్తి మెడికల్ ఆఫీసర్ వేదాచారి**

చందుర్తి మార్చి 17 ప్రభాతవార్త:



వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని చందుర్తి మెడికల్ ఆఫీసర్ కే,వేదాచారి అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి ఉప ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు, చందుర్తి మండలం లో జరుగుతున్న కుష్టి వ్యాధి సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు, సర్వేను సక్రమంగా నిర్వహించాలన్నారు, ఆరోగ్య కేంద్రంలోని రోగుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఐశ్వర్య, ఆంజనేయులు, పుష్పలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం విరాళం

చందుర్తి మార్చి 17 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక ముదిరాజ్ సంఘ సభ్యులు 20,016 రూపాయల విరాళాన్ని గౌడ సంఘం నాయకులకు సోమవారం అందజేశారు, గ్రామంలో నిర్మాణం అవుతున్న మల్లికార్జున స్వామి ఆలయానికి ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్న నేపథ్యంలో తమవంతంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం గౌడ్, కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్,నారాయణ గౌడ్ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు అందించిన మండల బిఆర్ఎస్అధ్యక్షులు గోస్కుల రవి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు వేములవాడ రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో ప్యాడ్స్, పెన్నులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గిఫ్ట్ ఏ స్మైల్ పేరుతో గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు అందిస్తున్నామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని,పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు అందించిన గోస్కుల రవికి విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు, మాజీ సర్పంచులు ఏష తిరుపతి, కటకం మల్లేశం, పెంద్యాల తిరుపతి , జంకె శ్రీనివాసరెడ్డి, కటకం చంద్రయ్య, వందుగ తిరుపతి, తంపుల సుమన్, వెల్మ బాల్ రెడ్డి , మొగిలి దేవరాజం ,లక్కే మధు, మంద శ్రీనివాస్, కొండవేని మోహన్, యువజన నాయకులు పాసుల అంజి, తలారి రవి, వంగ వర్షం, తుపాకుల నరేష్, నేదురి సంతోష్, మంద వేణు, గుడిసె సుదర్శన్, రత్నాకర్ రెడ్డి, దేవరాజు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కొడిగంటి శ్యాం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా కేక్ కట్ చేసి ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏనుగు మనోహర్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని అలాగే ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు మంచే రాజేశం, తలారి నర్సయ్య, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, కాదాసు లక్ష్మన్, సామ నాగేష్, కాసోజీ నాగరాజు, మరిగడ్డ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల సదాశివ్ కు పితృవియోగం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామ లోని కందులపల్లె కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు కందుల సదాశివ కు మాతృవియోగం జరిగింది సదాశివ్ తండ్రి అయినా కందుల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు వీరి మృతి పట్ల పలువురు మండల నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు వెంకటయ్య అంత్యక్రియలు కందుల పల్లెలో నిర్వహించినారు వీరి అంత్యక్రియలకు పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఇద్దరు నిందితులకు రెండు నెలలు శిక్ష

### పదివేల రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు నిందితులకు 2 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధించారుమేట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పీట్ల సూరి వయస్సు 21 సంవత్సరాలు, కొమిరి నరేష్ వయస్సు 20 సంవత్సరాలు అనే ఇద్దరు యువకులు మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితులకు 2 నెలల జైలు శిక్ష , ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పు నిచ్చారు.

## విద్యార్థులకు సురక్ష భద్రతాకు అవ గాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పీ. యం శ్రీ పథకం లక్ష్య నిర్దేశ్యాలలో భాగమైన సురక్ష భద్రతా అవగాహన కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో సోమవారం అత్యద్భుతంగా కార్యక్రమం అగ్నిమాపక శాఖ జగిత్యాల సహకారంతో నిర్వహించారు.భావి పావురులను ఉన్నతంగా తీర్చిదిద్దే ఉన్నత ఉద్దేశ్యంతో ఆకట్టుకునే ప్రదర్శన ఉత్సాహభరితంగా ఆద్యంతం కొనసాగింది ఈ కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానుజ ఆధ్వర్యంలో జరుగగా అగ్నిమాపక శాఖ అధికారి మధు,సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద మహిళా రైతులకు రాయితీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాకు అన్ని మండలాల వారీగా కేంద్ర ప్రభుత్వం అందించే ఉప పథకం కింద రూ.78.79 లక్షల నిధులు మంజూరవడంతో జిల్లా వ్యవసాయ అధికారి మార్చి 25 తేదీ లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి అవసరమైన యంత్రాలు ఉపకరణాలు కొనుగోలు చేసే ప్రక్రియ గురించి మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు ఈ మేరకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది అని సన్న చిన్నకారు రైతులకు 40 శాతం ఎస్సీ ఎస్టీ వర్గా లకు చెందిన రైతులకు 50 శాతం రాయితీ లభించనున్నది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే ఎంపికైన రైతులకు అవసరమైన యంత్రాలు పరికరాలు రాయితీపై పొందే అవకాశం లభిస్తుంది రాయితీపై అందించే యంత్రాల ఉపకరణాల వివరాలు బ్యాటరీస్ ప్రేయర్స్ పవర్స్ ప్రేయర్స్ డ్రోన్ రోటవేటర్ సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ కల్టివేటర్ బండ్ ఫార్మర్ పవర్ విడర్ బ్రష్ కట్టర్ పవర్ టిల్లర్ ట్రాక్టర్లు స్ట్రా బాలర్స్ యంత్రాలకు రాయితీ అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ యంత్రాలు ఉపక రణాలపై ఆసక్తి ఉన్న మహిళా రైతులు సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల వ్యవసాయాధికారుల దగ్గర దరఖాస్తులు స్వీకరిస్తారని అర్హత ప్రమాణాలు అందుబాటులో ఉన్న పనిముట్లను బట్టి లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది కాబట్టి జిల్లాలోని మహిళా రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు

## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మల్యాపూర్ గ్రామంలో 7.2లక్షల రూపాయలతో 100 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ట్రాన్స్ ఫార్మర్ ప్రారం భోత్స వానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఎడిఇ కె.వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాపూర్‌లో ఉన్నటువంటి చెరువుకు సమీపంలో ఉన్న 63కెవి ట్రాన్స్ ఫార్మర్‌ను లోడ్ పెంచుతూ 100కెవి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను చెరువు నుండి సురక్షితంగా మండలంలో ఎరెక్షన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ సిహెచ్.వంశీకృష్ణ తదితరులున్నారు.

## బిటిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రములో ని బస్ స్టాండ్ ఆవరణలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. బిటిఆర్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వేసవి దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యం కోసం చల్లని త్రాగు నీరు చలివేంద్రం ద్వారా అందిస్తానని తెలిపారు. మండలానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బందారి రాజు, బోయిని రంజిత్, దండవేణి రజినీకాంత్, బొల్లం రాంసాగర్, గజ్జల శ్రీనివాస్, అంతగిరి అనిల్, చుక్క.రమేష్, ఎల్లెంకి శ్రీనివాస్, పయ్యావుల నవీన్, పలుమారి రవి, గైనీ శ్రీనివాస్, కోమటిరెడ్డి అనిల్, లచ్చయ్య, లక్ష్మన్, కేశవేణి భూమేష్, బొల్లం భాను తదితరులు పాల్గొన్నారు.

## మండలములో రాష్ట్ర స్థాయి బృందం పర్యటన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రహీంఖాన్ పేట లో ఉన్న ఆదర్శ పాఠశాల పనితీరును రాష్ట్రస్థాయి బృందం సోమవారం పరిశీలించింది.పాఠశాల విద్యార్థుల పరీక్షల నిర్వహణ,ఫలితాల గూర్చి ఆరాదీశారు.పదవ తరగతి పరీక్షలు, ఫలితాలు మెరుగు పరుచుటకు తీసుకున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గది పరిశీలన బోధన డైరీలు మొదలైన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. పదవ తరగతివిద్యార్థులకు పరీక్షల మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బృంద సభ్యులు జగన్మోహన్,ప్రధానోపాధ్యాయులు జి. గంగాధర్, సిఆర్ పి నర్సయ్య పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేస్తున్నారు

### మున్సిపల్ ఆదాయానికి గండి బాధ్యులపై చర్యలకు ప్రజావాణి లో ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని, అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు తెచ్చుకొని సక్రమ నిర్మాణంగా మార్చే ప్రయత్నం చేస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం. 62 లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. అప్పటికే రోడ్డును కొద్దిమేర ఆక్రమించి నిర్మాణం చేపట్టాడని పేర్కొన్నారు. ఆనాటి నుంచి ఈ మూడు అంతస్తులో కుటుంబాలు, దుకాణాలు నడుస్తున్నాయని, ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు. పదేండ్లుగా కొత్త ఇంటి నిర్మాణంపై మున్సిపల్ ఇంటిపన్ను చెల్లించకుండా ఇప్పటికి పాత ఇంటి పన్నును చెల్లిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టారని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వినోభానగర్‌లో మంచినీటి సమస్య పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు, 28వ డివిజన్ అధ్యక్షులు కొండ సురేష్, డివిజన్ యూత్ అధ్యక్షులు పోయిల రవి ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినోభానగర్‌లో సుమారు 300 ఇండ్లకు గత నెల రోజులుగా సింగరేణి నుంచి సరఫరా అయ్యే మంచినీరు నిలిచిపోయిందని, లీకేజీలతో ఉన్న పైప్లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా యాజమాన్యం నీటి సరఫరాను నిలిపివేసిందన్నారు. ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్న మరమ్మత్తు పనులు పూర్తి చేసి మంచినీరు సరఫరా చేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె సారయ్య, నంది నగేష్, పల్లె ప్రశాంత్, మేకల శ్రీనివాస్, విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి తరలిన ఎల్ఐసి ఏజంట్లు

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారతీయ జీవిత బీమా (ఎల్ఐసి) ఏజెంట్ల సమైక్య రామగుండం శాఖ ఆధ్వర్యంలో ఏజెంట్లు సోమవారం రామగుండం నుంచి రైలులో ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా సమైక్య అధ్యక్షుడు గుండికందుల రవి మాట్లాడుతూ ఐఆర్‌డిఎ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా సంస్థ అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా బుధవారం ఢిల్లీ లోని రాంలీలా మైదానంలో జరుగనున్న ధర్నాలో పాల్గొననున్నట్లు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో ఏజంట్లు కటకం సతీష్, అంబాల బాబు, బూర్ల దామోదర్, జనగామ సదయ్య, చింతల శ్రీనివాస్, శనిగరపు రమేష్, అప్ప వేణు, పోతుల నగేష్, ఆర్.రవి. వి.తిరుపతి రెడ్డి, ఎం.సత్యం, ఈ.కనకయ్య, వి.బుచ్చిరాజం, బోల చంద్రశేఖర్, సాదుల రమేష్‌తోపాటు 100 ఏజంట్లు తరలివెళ్లారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన వంటి గోనెల రాజ్ కుమార్ అనే యువకుడు మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాల పాలై, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ నిరంజన్ రెడ్డి సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సిఐ కథనం ప్రకారం..పట్టణానికి చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు.ఆదివారం రోజున రాఘవపేట గ్రామంలో తమ బంధువుల పెళ్లికి వెళ్లి,తిరిగి రాత్రి మెట్పల్లి కి వస్తుండగా.. మార్గ మధ్యలో ముత్యంపేట గ్రామ శివారు చెరువు వద్ద తన పల్సర్ వాహనాన్ని అజాగ్రతగా నడిపి, అదుపుతప్పి తనకు తానుగా చెట్టుకు ఢీకొనగా.. తీవ్రగాయాల పాలై గాయాల పాలవగా,బాధితున్ని నిజామాబాదు లోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు.మృతుని తండ్రి గోనెల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పంచానామా జరిపి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

చందుర్తి,మార్చి 17: ప్రభాతవార్త:



నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యత అని సనుగుల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం ప్లాస్టిక్ నిషేధంపై సనుగుల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యంతో నిర్వీర్యం అవుతున్న వాతావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు, ఈ సందర్భంగా బట్ట సంచులను పంపిణీ చేశారు, కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సంస్థ ప్రతినిధి ప్రవీణ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్, ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంబటి శంకర్, సూరంపల్లి శ్రీనివాస్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, కారం రాజ్ కుమార్, గంగ భవాని,సుజాత, ఉమా గ్రామస్తులు, విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గోత్రాల వారి వీధి నాటిక ప్రదర్శన

గొల్లపల్లి ప్రభాతవార్త :



ప్రాచీన కళలకు జీవం పోస్తూ కళలను ప్రదర్శిస్తూ గ్రామీణ ప్రాంతాలలో నాటక ప్రదర్శనల ఇస్తూ ప్రజల నుంచి ప్రశంసలందు కుంటుకున్నారు గోత్రాలోల కళాబృందం సభ్యులు పుప్పాల లింగయ్య. గొల్లపల్లి మండలంలోని గోవిందు పల్లెలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గోత్రాలోల్ల కళాబృందం సభ్యులచే రెండు రోజులపాటు వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిరోజు సత్య వర్మ చరిత్ర, రెండవ రోజు ధర్మగుల చరిత్ర నాటికలను ప్రదర్శించారు నాటిక ప్రదర్శన ను వీక్షి ంచడానికి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షి ంచారు .నేటి సమాజంలో అంతరించిపోతున్న సంప్రదాయ కళలను యువతకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పూర్వకాలం నుండి తెలుగువారు ఆదరిస్తున్న అపూర్వమైన జానపద కళా ప్రదర్శన వారసత్వంగా వస్తున్నదని జాతి నిర్మాణానికి అవసరమైన కళా ప్రదర్శనలు నేటి సమాజానికి అందిస్తాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను వారసత్వంగా స్వీకరించడం మన బాధ్యత అని ప్రస్తుతం సినిమాల మోజులో పడి యువత ప్రాచీన కళల్ని మరిచిపోతున్నారని ప్రాచీల కాలం నుంచి వస్తున్న వీధి నాటకాలను ఆదరించాలని గోత్రాలోల్ల కళాబృందం సభ్యులు పుప్పాల లింగయ్య అన్నారు ఈ నాటిక ప్రదర్శనలో కళాబృందం సభ్యులు మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న ఉద్యోగ నియమకాలను ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించిన తర్వాతే 1ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష లు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నే ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ఆ తర్వాత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవుల మధ్య రమేష్ ,ఎంఎస్ ఆప్ మండల అధ్యక్షుడు ఓరగంటి జాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపల్లి హనుమాన్లు, తాండ్ర రాజన్న, రాపల్లి అర్జున్, రఘు, లక్ష్మణ్, రాజయ్య ,గంగవ్వ ,గంగాధర్, అజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్ట బద్ధత కల్పించాలి

మద్దతుగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని అప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియను నిలిపి వేయాలని, మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి డిమాండ్ చేశారు రాజారంపల్లి లో ఎంఆర్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు చెన్న కుమార్ స్వామి ఆధ్వర్యంలో రాజారాంపల్లి గ్రామంలో మూడవ రోజు రిలే నిరవధిక నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి, ఈ రిలే నిరసన దీక్షకు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబల సంక్షేమ సంఘ వ్యవస్థపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకేనపల్లి సతీష్, సుంకె తిరుపతి, నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ వినయ్, శంకరయ్య, రాజేష్ జగదేవ్ పేట ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు బచ్చల శేఖర్, చెన్న శ్రీనివాస్, బచ్చల సుమన్, స్వామి,చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి కళ్యాణానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ల కమిటీ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రీ భువనేశ్వరి పంచాంగం 202526 ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యం లో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆహ్వాన కరపత్రికను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నవమ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు.సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విద్యానగర్ ఆలయ అర్చకులు,భక్తులు,మాజీ ఆలయ కమిటీ సభ్యులు.

## వైభవంగా నృసింహుడి ఉత్తర దిగ్యాత్ర

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఉత్తర దిగ్యాత్ర కార్యక్ర మాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో నరసిం హ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన పల్లకిపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో దేవాలయం నుండి స్వామివారిని ఊరేగింపుగా ఉత్తరం వైపు గల ఉసిరిక చెట్టు వద్దకు తీసుకువెళ్లి చెట్టు వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు వేద పండితులు మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించగా వీధిలోని భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పూజల్లో పాల్గొన్నారు . తదుపరి స్వామివారిని ఊరేగింపుగా తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ , ధర్మకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తాం

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తామని విద్యార్థిని విద్యార్థులు ధీమా వ్యక్తం చేశారు మా విద్యాపకులు మాకు మంచి విద్యను బోధించారు మాలో మనోధైర్యాన్ని పెంపొందించారన్నారు ఈసారి తప్పకుండా పదో తరగతిలో పోయిన సంవత్సరము కంటే ఈసారి పద వ జిపిఏ సాధిస్తామన్నారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యన్ని అందిస్తున్నా మన్నారు అంతేకాకుండా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠాలు బోధిస్తున్నామన్నారు ఈసారి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా మంచి ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు

–పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి



మా స్కూల్లో విద్యాపకులు మంచి విద్యను అందిస్తున్నారు మనో ధైర్యాన్ని పెంపొందించారు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు నేను ఈసారి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పోలీస్ ఆఫీసర్ కావాలని నా ఆకాంక్ష

–ఎన్ మధుప్రియ



మా స్కూల్లో విద్యాపకులు మంచి విద్యను అందిస్తున్నారు మనో ధైర్యాన్ని పెంపొందించారు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు పోయిన సంవత్సరము కంటే ఈసారి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పోలీస్ ఆఫీసర్ కావాలని నా ఆకాంక్ష

–జక్కుల శివాని



మా స్కూల్లో విద్యాపకులు మంచి విద్యను అందిస్తున్నారు మనో ధైర్యాన్ని పెంపొందించారు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు పోయిన సంవత్సరము కంటే ఈసారి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డాక్టరు కావాలని నా కోరుకుంటున్నాను.

–నా పేరు నక్క శ్రీ చరణ్

## మాదిగ జాగృతి సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం ఎం జె ఎస్ క్యాలెండర్ 2025 ఆవిష్కరించడం జరిగింది.. మాదిగలు తమ సాంస్కృతిక ధర్మంలో ఉన్నతమైన వ్యక్తిత్వం తో జీవించాలని అందుకు మహా పురుషులు తెలిపిన మార్గంలో నడవాలని , జాతి ఔన్నత్యాన్ని కాపాడాలని మాదిగ కుల బాంధవులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల మాదిగ జాగృతి (ఎం జె ఎస్) కమిటీ సభ్యులు దూడ లక్ష్మణ్, డి. పోశారాజ్ , నక్క రాజేందర్, దూడ పోచరాజ్, భీమయ్య, అనిల్, అంజి, వెంకటేష్, రవితేజ, సుదీర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# రమణీయం... శివపార్వతుల కళ్యాణం

- వైభవంగా ఆది దంపతుల లగ్గం
- కళ్యాణానికి భారీగా తరలి వచ్చిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.







ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని, అమ్మవార్లను ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ఏర్పాటు చేసిన కళ్యాణ మంటపం వరకు మేళ తాళాలతో ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈవో వినోద్ రెడ్డి, వధువు తరుపు అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వరగారి సురేష్ నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. వేద మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా కళ్యాణ తంతు నిర్వహించారు. ఉదయం 10గంటల 50 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున ఆది దంపతుల కళ్యాణం జరిగింది. దేవస్థానం తరుపున ఈవో, మున్సిపల్ తరుపున కమిషనర్ అన్వేష్ కుమార్ స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కళ్యాణం జరుగుతుండగా, శివపార్వతులు ఒకరికొకరు జీలకర్ర బెల్లం పెట్టుకొని శివున్ని పరిణయమాడారు. కళ్యాణం కాగానే శివపార్వతులు ఒకరికొకరు తలంబ్రాలను చల్లుకున్నారు. ఆది దంపతుల కళ్యాణంతో వేములవాడ పట్టణంలోని ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి శరభ గజ్జల కార్యక్రమంతోపాటు బలిహరణ చేశారు. కళ్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ ఆలయ గుడి చెరువు పార్కింగ్ సమీపంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం ఎనిమిది గంటలకు పెద్ద సేవలో పార్వతి రాజరాజేశ్వర స్వామివార్లను అందంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఒకరోజు ముందే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:





వలస కార్మికుల పిల్లల చదువులు ప్రోత్సహిస్తామని, ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వలస కూలీల కార్మికుల యజమానులు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 400 మంది వలస కార్మికుల పిల్లలను గుర్తించామని తెలిపారు. వీరందరికీ సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో బోధిస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం అందిస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న పాఠశాలల్లో ప్రభుత్వం నుండి అన్ని వసతులు తాము కల్పిస్తామని అన్నారు. ఇటుక బట్టీల యజమానులు పాఠశాల వరకు రవాణా సదుపాయం కల్పించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికుల పిల్లలు ఈ పాఠశాలలో చదువుకుంటారని, వీరు మరో రాష్ట్రానికి వెళ్లే అవకాశం ఉన్నందున ఇంగ్లీషులో బోధించాలని ఎంఈఓ లకు సూచించారు. కార్మికులు ఏ ప్రాంతానికి వెళ్ళినా వారి పిల్లలకు ఆంగ్ల బోధన ఉపయోగ పడుతుందని అన్నారు. కార్మిక పిల్లలకు కావలసిన కనీస సదుపాయాలను యజమానులు సమకూర్చాలని అన్నారు. ఇటుక బట్టీల కార్మికుల పిల్లల కోసం మెడికల్ క్యాంపులు నిర్వహించి ఇమ్యూనైజేషన్ పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. రక్తహీనత పరీక్ష చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎం.ఈ.ఓలు, ఇటుక బట్టీల యజమానులు పాల్గొన్నారు.

## ఉచిత ఆర్మీ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం, వసతితో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపత్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతోపాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు అక్టోబర్ 01, 2004 నుంచి!! ఏప్రిల్ 01, 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. ఆసక్తిగల యువకులు ఆన్‌క్లైన్‌లో అగ్ని పథ్‌కు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు చేసుకున్న ఫారంతో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222, 8333044460, 9573688952 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ ఇన్‌ఛార్జిగా ఎం.వరలక్ష్మి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కన్జ్యూమర్ రైట్స్ ఆర్గ్కనైజేషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ ఇన్‌ఛార్జిగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఎం.వరలక్ష్మి ౖ నియమితు లయ్యారు. ఈ మేరకు కన్జ్యూమర్ రైట్స్ ఆర్గ్కనైజేషన్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుంట ప్రకాష్ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ ఇన్‌ఛార్జిగా ఎం.వరలక్ష్మి ౖని నియమిస్తూ ఉత్తర్వులు అంద జేశారు. తనను కన్జ్యూమర్ రైట్స్ ఆర్గ్కనైజేషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ ఇన్‌ఛార్జిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కుంట ప్రకాష్‌కు ఎం.వరలక్ష్మి ౖ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ బి గితే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. పోలీస్ స్టేషన్ కు నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం జరుగుతుందన్నారు

## సకాలంలో వేలం సొమ్మును జమా చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



2022-23 యాసంగి ధాన్యం వేలం సొమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో ధాన్యం సొమ్ము జమ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని, ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.